క్లుప్తంగా

ఆర్మూర్ అభివృద్ధికి రూ.25 కోట్లు మంజూరు

ఆర్మూర్: ఆర్మూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసినట్లు పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి గురువారం తెలిపారు. ఆర్మూర్ పట్టణానికి, ఆర్మూర్, మాక్లూర్, నందిపేట మండలాలకు రూ. నాలుగు కోట్ల చొప్పున, కొత్త మండలాలైన ఆలూర్, డొంకేశ్వర్ మండలాలకు రూ. ఐదు కోట్ల చొప్పున నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఈసందర్భంగా సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

మోదీకి కేటీఆర్ క్షమాపణ చెప్పాలి



ఆర్మూర్‌టౌన్: ప్రధాన మంత్రి మోదీకి, రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. కేటీఆర్, మోదీపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, గురువారం ఆర్మూర్‌లో వారు నిరసన తెలిపారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్, పాలెపు రాజురెడ్డి, ఉదయ్, ఆకుల శ్రీనివాస్, యుగంధర్, పల్లె శ్రీనివాస్, పీర్‌సింగ్, ఉదయ్‌గౌడ్, భరత్ పాల్గొన్నారు.

అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలి



కమ్మర్‌పల్లి: అటవీ హక్కుల చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకుడు సారా సురేశ్ డిమాండ్ చేశారు. మండలంలోని అమీర్‌నగర్‌లో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో పోడుభూములపై గురువారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా పోడు రైతుల్ని ఇబ్బందులకు గురిచేస్తున్న ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని, కబ్జాలో ఉన్న వారందరికీ పట్టాలివ్వాలని అన్నారు. నాయకులు కిషన్, రమేశ్, ముత్తన్న, బుచ్చన్న, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అమ్రాద్ విండో మహాజన సభ



మాక్లూర్: మండలంలోని అమ్రాద్ వ్యవసాయ పరపతి సంఘంలో గురువారం విండో మహాజన సభ నిర్వహించారు. కార్యదర్శి గంగారాం సంఘ లావాదేవీలను రైతులకు చదివి వినిపించారు. అనంతరం సంఘం చైర్మన్ ఎనుగంటి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. వర్షాకాల సీజన్ వరి ధాన్యం తరలించటంలో ఈసారి తగు ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చేతికచ్చిన ధాన్యం వచ్చింది వచ్చినట్టు ఆరబెట్టుకున్నట్టయితే కాంటాలు వెనువెంటనే జరిపించి, రైసుమిల్లులకు తరలిస్తామన్నారు. విండో సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళి



బోధన్: స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్‌కు విద్యార్థి సంఘాల నాయకులు ఘన నివాళి అర్పించారు. భగత్‌సింగ్ జయంతి సందర్భంగా గురువారం పట్టణంలోని బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థి నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భగత్‌సింగ్ దేశ భక్తి, త్యాగాన్ని కొనియాడారు.
నవీపేట: నవీపేటలో బీజేవైఎం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం ఖానాపూర్ నుంచి పిప్రి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులను ఖానాపూర్ సర్పంచ్ సింగిరెడ్డి మోహన్ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



నందిపేటలో శోభాయాత్రలో యువకులు





ఆర్మూర్‌లో వినాయకుడిని నిమజ్జనం చేస్తున్న భక్తులు.. గోల్‌బంగ్లా వద్ద వినాయకుడి శోభాయాత్ర



ఆర్మూర్ పట్టణంలో..



బోధన్‌లో పూజలు నిర్వహిస్తున్న సుదర్శన్ రెడ్డి

గంగమ్మ ఒడిలోకి గణనాథుడు







బోధన్‌లో ఉత్సవ ప్రతినిధులతో మాట్లాడుతున్న సీపీ సత్యనారాయణ.. పూజలు నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ ప్రతినిధులు.. నృత్యాలు చేస్తున్న యువకులు



బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని వినాయకుల బావిలో గణేష్ నిమజ్జనం చేస్తున్న భక్తులు

సాక్షి నెట్‌వర్క్: నవరాత్రులు పూజలందుకున్న లంబోదరుడు గురువారం గంగమ్మ చెంతకు చేరాడు. ఈ సందర్భంగా వినాయక విగ్రహాలను ప్రత్యేక వాహనాల్లో ఉంచి ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. బ్యాండు మేళాలు, డప్పువాయిద్యాలు, యువకుల డ్యాన్సుల మధ్య శోభాయాత్ర వైభవంగా సాగింది. మహిళలు గణేశ్‌లకు మంగళహారతులిస్తూ మొక్కులు తీర్చుకున్నారు. విగ్రహాల శోభాయాత్ర చూసేందుకు భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. గణపతి బప్పా మోరియా, జై బోలో గణేశ్ మహరాజ్‌కీ జై నినాదాలతో పరిసరాలు మార్మోగాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భద్రతను పర్యవేక్షించారు. బోధన్‌లోని శ్రీ చక్రేశ్వర ఆలయంలో ఏర్పాటు చేసిన శ్రీ సార్వజనిక్ గణనాథుడికి వేద పడితులు, ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీపీసీసీ కోశాధికారి, మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ సింగం బాగారెడ్డి, శ్రీ చక్రేశ్వర ఆలయం చైర్మన్ బీర్కూర్ శంకర్, మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి దంపతులు, ఆర్డీవో రాజాగౌడ్ శోభాయాత్రను ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ ముఖ్య నాయకులు కెప్టెన్ కరుణకర్ రెడ్డి వివిధ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు. బోధన్‌లో గణేష్ నిమజ్జనం ఏర్పాటు, బందోబస్తును సీపీ సత్యనారాయణ పరిశీలించారు. సారంగాపూర్‌లోని అమృత్ గణేష్ మండలి లడ్డు వేలంలో మొదటి లడ్డును రూ.16వేలకు షేక్ వసీం ఎస్‌సీపీఎస్‌ఎఫ్ ఉద్యోగి దక్కించుకున్నారు. అలాగే నవీపేట మండలంలోని యంచ గోదావరి నదిపై గల బ్రిడ్జి దగ్గర గురువారం వినాయక నిమజ్జన ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. నిమజ్జన ఏర్పాట్లను లాఅండ్‌ఆర్డర్ డీసీపీ జయరామ్‌రెడ్డి పరిశీలించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భారీ వినాయక విగ్రహాలను క్రేన్ సహాయంతో నిమజ్జనం చేస్తున్నారు. బ్రిడ్జి వెంబడి విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. గోదావరి నదిలో పడవలపై గజ ఈత గాళ్లను అందుబాటులో ఉంచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.



రుద్రూర్‌లో వినాయకుడి శోభాయాత్ర











నవీపేటలో నృత్యాలు చేస్తున్న యువకులు.. ఆర్మూర్‌లో గూండ్ల చెరువు వద్ద వినాయకునికి పూజలు చేస్తున్న భక్తులు.. తెప్ప సహాయంతో వినాయక ప్రతిమలను తీసుకువెళుతున్న గజఈతగాళ్లు.. బోధన్‌లో పోలీసుల బందోబస్తు.. కొనసాగుతున్న శోభాయాత్ర

క్రిస్టియన్ల అభివృద్ధికి కృషి

- రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- చర్చిల అభివృద్ధికి నిధులు మంజూరు

వేల్పూర్: సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్‌ల అభివృద్ధికి కృషి చేస్తోందని రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. వేల్పూర్ మండలం లక్కోర వద్ద ఏఎస్‌జీ ఫంక్షన్‌హాలులో గురువారం బాల్కొండ నియోజకవర్గంలోని 40 చర్చిల అభివృద్ధి కోసం మంజూరైన రూ. 2.75 కోట్ల నిధుల ఉత్తర్వులను రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ రాజేశ్వర్‌తో కలిసి అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కులాలకు, మతాలకు, వర్గాలకు అతీతంగా ప్రజల ముఖాల్లో ఆనందం చూడాలన్నదే కేసీఆర్ ధ్యేయమని, ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలన్నదే ఆయన కోరిక అన్నారు. గతంలో చర్చిల అభివృద్ధికి రూ.1.50 కోట్లు ఖర్చు చేశామని, తిరిగి ప్రత్యేక అభివృద్ధి ఫండ్ కింద ప్రస్తుత నిధులు కేటాయించినట్లు చెప్పారు. మంత్రి ప్రశాంత్‌రెడ్డి, క్రిస్టియన్ మైనారిటి కమిషన్ చైర్మన్ రాజేశ్వర్‌ను క్రైస్తవులు గజమాలతో ఘనంగా సన్మానించారు. హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ మధుశేఖర్, కోటపాటి నర్సింహానాయుడు, పాస్టర్లు మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



నిధుల మంజూరు ఉత్తర్వులను అందజేస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి, రాజేశ్వర్

ఎంఎస్ స్వామినాథన్ మృతిపై సంతాపం

భారతదేశ హరిత విప్లవ పితామహుడు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ మృతి పట్ల మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి భారతీయ వ్యవసాయ రంగానికి తీరని లోటు అన్నారు. ఆయన సేవలు యావత్తు రైతులోకం ఎన్నటికీ మరువదని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి పేర్కొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

ఏర్గట్ల మండలం బట్టాపూర్ గ్రామానికి చెందిన రాక్‌స్టార్ యూత్ సభ్యులు గురువారం వేల్పూర్‌లో మంత్రి ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మండల పార్టీ అధ్యక్షుడు పూర్ణానందం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తాం



పొట్టి గుట్టలో బోగ్‌భండార్ నిర్వహిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

వర్ని: రాజకీయాలకు అతీతంగా అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. మండలంలోని అంతాపూర్, పొట్టిగుట్ట గ్రామాల్లో గురువారం ఆయన వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోవు ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. అలాగే మండల కేంద్రంలో నిర్మిస్తున్న 30 పడకల ఆస్పత్రి భవన నిర్మాణ పనులను, బాలుర హాస్టల్ పనులను స్పీకర్ పరిశీలించారు. భవనాల నిర్మాణాల్లో ఎక్కడైనా నాణ్యత లోపిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నాయకులు వెలగపూడి గోపాల్, బాలరాజు, కల్లల్ గిరి, సర్పంచ్ పద్మా జగ్‌రాం పాల్గొన్నారు.

రూర్బన్ పథకం ఫలాలు ప్రజలకు అందించాలి



బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

ఎడపల్లి(బోధన్): కేంద్ర ప్రభుత్వం రూర్బన్ పథకంలో భాగంగా రూ. 30కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనుల ఫలాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం మండలకేంద్రంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి,వడ్డీ మోహన్ రెడ్డి,పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే షకీల్ తీరుకు నిరసనగా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎడపల్లి మండలంలో రూర్బన్ పథకం కింద రూ.30 కోట్లలతో అనేక అభివృద్ధి పనులు పూర్తయి సంవత్సరం గడిచినా, ఎమ్మెల్యే వాటిని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. పది రోజుల్లో వాటిని ప్రారంభించకపోతే కలెక్టర్‌ను కలిసి, ఎంపీ అర్వింద్ సమక్షంలో వాటిని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. నాయకులు ఇంద్రకరణ్, శ్రీధర్, గోపి, సరీన్, సజన్, శ్రీను, జాన్కంపేట్ సర్పంచ్ సాయిలు, ఉపసర్పంచ్ విజయ్ తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల డిమాండ్లు నెరవేర్చాలి

సాక్షి నెట్‌వర్క్: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తమ డిమాండ్లను నెరవేర్చాలని ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో వేర్వేరుగా చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. మాక్లూర్‌లో ఆశా వర్కర్ల సమ్మెకు సీపీఎం నాయకులు మద్దతు తెలిపారు. బోధన్‌లో అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సమ్మెకు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు వేర్వేరుగా మద్దతు ప్రకటించారు. పలుచోట్ల అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు వినూత్న రీతిలో నిరసన తెలిపారు.



రుద్రూర్‌లో భిక్షాటన చేసి నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ ఉద్యోగులు

ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా తీర్మానం

బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్‌లో మోచీ కుల సంఘ సభ్యులు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డికి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అండగా ఉంటామని తీర్మానిస్తూ, ప్రతిని గురువారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డికి అందజేశారు. నాయకులు సింధూల రాజేందర్, సర్పంచ్ మానేటీ తులసి, ఎంపీటీసీ రాంరాజ్‌గౌడ్ పాల్గొన్నారు.



తీర్మాన పత్రం అందజేస్తున్న మోచీ సంఘ సభ్యులు

ప్రజాభీష్టం మేరకే కాంగ్రెస్ పాలన

బోధన్‌టౌన్(బోధన్): రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, ప్రజాభీష్టం మేరకు పాలన సాగిస్తుందని టీపీసీసీ కోశాధికారి, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆచన్‌పల్లిలో గురువారం ఆయన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి మోసం చేశాయని ఆరోపించారు. ఇందిరమ్మ కాలనీ వాసులు స్థానిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. జిల్లా అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి, టీపీసీసీ డెలిగెట్ గంగాశంకర్, నాగేశ్వర్ రావు, షేక్ ఫరాన్, సాయిలు, గౌసొద్దిన్, మహిపాల్‌రెడ్డి, సాయిరెడ్డి, గణపతిరెడ్డి, రవీందర్‌రెడ్డి, గంగాధర్ గౌడ్, విష్ణు వర్ధన్ రెడ్డి, దాము పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ



పెర్కిట్(ఆర్మూర్)/రుద్రూర్/బోధన్‌టౌన్/వర్ని: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో గురువారం మహ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా మిలాద్ ఉన్ నబీ కార్యక్రమాన్ని ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలు గ్రామాల్లో ముస్లింలు ర్యాలీలు నిర్వహించారు. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అంతకుముందు దర్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	జవాన్ (తెలుగు) - 12.30 ; ఫుక్రేయ్ 3 - 3.55, 7.10, 10.25
స్క్రీన్-2 –	స్కంద - 11.00, 2.30, 6.00, 9.30
స్క్రీన్-3 –	స్కంద - 12.00, 3.30, 7.00 జవాన్ (హిందీ) - 10.30
స్క్రీన్-4 –	చంద్రముఖి2 (తెలుగు)- 11.45, 3.05, 6.25, 9.45

సంక్షిప్తం

పెంపుడు కుక్కలకు రేబీస్ టీకాలు



వేల్పూర్: ప్రపంచ రేబీస్ దినోత్సవం సందర్భంగా గురువారం వేల్పూర్‌లోని పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు వెటర్నరీ వైద్యుడు సంతోష్‌రెడ్డి రేబీస్ టీకాలు వేశారు. కుక్కల యజమానులకు రేబీస్ వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. వెటర్నరీ సిబ్బంది మౌలానా, దయానంద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ భవనానికి భూమిపూజ

ధర్పల్లి: మండలంలోని గుడి తండాలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి గురువారం ఎంపీపీ సారిక హనుమంత్‌రెడ్డి భూమిపూజ నిర్వహించారు. అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఎంపీడీవో నటరాజ్, ధరావత్ గోపాల్, శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

కోటగిరిలో 'స్వచ్ఛతా హీ సేవా'



రుద్రూర్: కోటగిరిలో గురువారం 'స్వచ్ఛతా హీ సేవా' కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో శ్రమదానం చేశారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 2వరకు కొనసాగుతుందని ఎంపీవో మారుతి పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలు, ఉపాధిహామీ కూలీలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌లో మెప్మా ఆర్పీలు గురువారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మెప్మా ఆర్పీలకు ప్రభుత్వం వేతనాలు పెంచిన సందర్భంగా క్షీరాభిషేకం చేశామని వారు తెలిపారు. ఆర్పీలు అరుణ, అన్నపూర్ణ, తిరుమల, సత్య తదితరులు పాల్గొన్నారు.